# ఆదిత్య హృదయము

## ఫలశ్రుతి

ఆదిత్య హృదయ స్తోత్ర పారాయణతో ఏడవ కిరణాన్ని ధారణ చేయవచ్చు. ఏ పనైనా సమర్థవంతంగా చేయగలిగే సామర్థ్యాన్నిస్తుంది. ప్రతి పనిలో విజయాన్నిస్తుంది. అనేక సమస్యల్ని ఎదుర్కొంటూ ఏదైనా ఓ సంస్థనో, ఓ సమూహాన్నో సమర్థవంతంగా నడపగలిగే నేర్పునిస్తుంది. వ్యవస్థను రూపొందించుకొనే తెలివితేటలనిస్తుంది ఈ ఆదిత్య హృదయ స్తోత్ర పారాయణ. అంతటి ఈ స్తోత్ర పారాయణ మనకు యింకా లెక్కలేనన్ని మహాప్రయోజనాల్నీ, అంతులేని వరదానాల్నీ ప్రసాదిస్తుంది. కాబట్టి దీన్ని అనునిత్యము శ్రద్ధా భక్తులతో పారాయణ చేయడం ఎంతో అవసరమని గ్రహించాలి.

vishwakarmasammanyojana.com

# ఆదిత్య హృదయము

## ధ్యానం

ధ్యేయస్సదా సవితృమండల మధ్యవర్తీ
నారాయణ స్సరసిజానన సన్నివిష్టః
కేయూరవాన్ మకరకుండలవాన్ కిరీటీ
హారీ హిరణ్మయ వపుర్ధృత శంఖచక్రః

vishwakarmasammanyojana.com

# ఆదిత్య హృదయము

తతో యద్ధపరిశ్రాన్తం సమరే చిన్తయాస్థితమ్
రావణం చాగ్రతో దృష్ట్వా యుద్ధాయ సముపస్థితమ్ ||1||

## భావం

యుద్ధము చేసిచేసి మిక్కిలి అలసియున్న శ్రీరాముడు సమరాంగణమున చింతాక్రాంతుడైయుండెను. పిమ్మట రావణుడు యుద్ధసన్నద్ధుడై ఆ స్వామి యెదుట నిలిచి యుండెను.

vishwakarmasammanyojana.com

# ఆదిత్య హృదయము

దైవతైశ్చ సమాగమ్య ద్రష్టుమభ్యాగతో రణం
ఉపాగమ్యాబ్రవీద్రామం అగస్త్యో భగవానృషిః ॥2॥

## భావం

యుద్ధమును చూచుటకు దేవతలతో కూడి అచ్చటికి విచ్చేసిన పూజ్యుడైన అగస్త్య మహర్షి శ్రీరాముని సమీపించి, ఆ ప్రభువుతో ఇట్లు పల్కెను.

vishwakarmasammanyojana.com

# ఆదిత్య హృదయము

**రామరామ మహాబాహో శ్రుణు గుహ్యం సనాతనమ్**
**యేన సర్వానరీన్ వత్స సమరే విజయిష్యసి ||3||**

## భావం

ఓ రామా! మహాబాహో! నాయనా! సనాతనము మిగుల గోప్యము ఐన ఈ స్తోత్రమును గూర్చి తెలిపెదను వినుము. దీనిని జపించినచో సమరమున నీవు శత్రువులపై విజయమును సాధించగలవు.

vishwakarmasammanyojana.com

# ఆదిత్య హృదయము

ఆదిత్య హృదయం పుణ్యం సర్వ శత్రు వినాశనమ్
జయావహం జపేన్నిత్య మక్షయ్యం పరమం శివమ్ ||4||

## భావం

ఈ ఆదిత్యహృదయం అను స్తోత్రము పరమ పవిత్రమైనది. సమస్త శత్రువులను నశింపజేయునది. నిత్యము దీనిని జపించినచో సర్వత్ర జయము లభించుట తథ్యము. ఇది సత్ఫలములను అక్షయముగా ప్రసాదించునది.

# ఆదిత్య హృదయము

సర్వమంగళ మంగళ్యం సర్వపాప ప్రణాశనమ్,
చిన్తాశోక ప్రశమన మాయుర్వర్ధన ముత్తమమ్ ||5||

## భావం

ఇది పరమపావనమైనది. సకల శ్రేయస్సులను సమకూర్చి సమస్త పాపములను నశింపజేయును. ఆధివ్యాధులను తొలగించి ఆయుష్షను వృద్ధిపరచును. సర్వ జపములలో శ్రేష్ఠమైనది. కావున ఈ స్తోత్రన్ని జపించుట ఎంతేని అవశ్యము.

vishwakarmasammanyojana.com

# ఆదిత్య హృదయము

రశ్మిమంతం సముధ్యస్తం దేవాసుర నమస్కృతమ్
పూజయస్వ వివస్వన్తం భాస్కరం భువనేశ్వరమ్ ||6||

## భావం

అనంతమైన బంగారు కిరణములతో శోభిల్లుచు, జాతికి జాగృతి కూర్చును. దేవాసురులు ఈయనకు ప్రణమిల్లుదురు. మిక్కిలి తేజస్సుగలవాడు, స్వమస్త భువనములను నియంత్రించువాడు, లోకములకు వెలుగునిచ్చు ఆదిత్యుని పూజింపుము.

# ఆదిత్య హృదయము

సర్వదేవాత్మకో హ్యేష తేజస్వీ రశ్మిభావనః
ఏష దేవాసురగణాన్ లోకాన్ పాతి గభస్తిభిః ||7||

## భావం

యితడు సమస్త దేవతలకు ఆత్మయైనవాడు. తేజోరాశి, తన కిరణములచే లోకమునకు శక్తిని, స్ఫూర్తిని ప్రసాదించువాడు. దేవాసుర గణములతో గూడి సమస్త లోకములను తన కిరణములచే రక్షించుచుండువాడు.

vishwakarmasammanyojana.com

# ఆదిత్య హృదయము

ఏష బ్రహ్మా చ విష్ణుశ్చ శివః స్కన్దః ప్రజాపతిః
మహేన్ద్రోధనదః కాలో యమ స్సోమో హ్యపాం పతిః ||8||

## భావం

బ్రహ్మా విష్ణువు, శివుడు, కుమారస్వామి, ప్రజాపతి,
దేవేంద్రుడు, కుబేరుడు, కాలస్వరూపుడు, యముడు,
చంద్రుడు, వరుణుడు, మరియు

vishwakarmasammanyojana.com

# ఆదిత్య హృదయము

పితరో వసవ స్సాధ్యా హ్యశ్వినౌ మరుతో మనుః
వాయుర్వహ్నిః ప్రజాప్రాణా ఋతుకర్తా ప్రభాకరః ||9||

## భావం

పితృదేవతలు, వసువులు, సాధ్యులు, అశ్వినీ దేవతలు, మరుత్తులు, మనువు, వాయువు, అగ్ని, ప్రజలు మొదలగువారి స్వరూపములు అన్నియు ఇతనివే. షడృతువులకు కారకుడు ఈ ప్రభాకరుడే.

vishwakarmasammanyojana.com

# ఆదిత్య హృదయము

ఆదిత్యః సవితా సూర్యః ఖగః పూషా గభస్తిమాన్
సువర్ణ సదృశో భాను ర్హిరణ్యరేతా దివాకరః ||10||

## భావం

ఆదిత్యుడు జగత్ సృష్టికి కారకుడు. జనులు తమ విధులు నిర్వర్తించుటకు ప్రేరణ యిచ్చును. లోకోపకారం కొరకు ఆకాశమున సంచరించి వర్షములద్వారా జగత్తును పోషించి తన కిరణములతో లోకమును ప్రకాశింపజేయును. బంగారు వన్నెతో తేజరిల్లుచు అద్భుతముగ ప్రకాశించువాడు. బ్రహ్మాండములు ఉత్పత్తికి బీజమైనవాడు. చీకట్లను తొలగించుచు దివాసమయమున ప్రాణులను కార్యనిమగ్నులను గావించువాడు

vishwakarmasammanyojana.com

# ఆదిత్య హృదయము

హరిదశ్వ: సహస్రార్చి స్సప్తసప్తిర్మరీచిమాన్
తిమిరోన్మథనశ్శంభుస్త్వష్టా మార్తాండ అంశుమాన్ ||11||

## భావం

శ్యామవర్ణముగల రథాశ్వములు గలవాడు. అసంఖ్యాకములైన కిరణములుగలవాడు. సప్త అను పేరుగల రథాశ్వముగలవాడు రథమునకు ఏడు గుఱ్ఱములుగలవాడు, తేజో విధానములైన కిరణములుగలవాడు. చీకట్లను పారద్రోలువాడు, సుఖములను గూర్చువాడు, సర్వసంహారకుడు, జగత్ప్రళయమునకు పిమ్మట దానిని మరల సృజించుటకై ఆవిర్భవించెడివాడు. నిరంతరము తన కిరణములతో ప్రకాశించుచుండువాడు.

vishwakarmasammanyojana.com

# ఆదిత్య హృదయము

హిరణ్యగర్భ శిశిరస్తపనో భాస్కరో రవిః
అగ్నిగర్భోదితేః పుత్రః శంఖ శ్శిశిరనాశనః ||12||

## భావం

బ్రహ్మాండములను తన ఉదరమునందు ధరించువాడు, తాపత్రయములతో భాదపడువారికి ఆశ్రయమై వాటిని తొలగించుటకు శాంతిని ప్రసాదించువాడు, తరింపజేయువాడు, దివ్యములైన వెలుగులను గూర్చువాడు. సకల లోకములకు స్తుతిపాత్రుడు. దివాసమయమున అగ్నిని గర్భమునందు ధరించువాడు, ఆదితి దేవికి పుత్రుడుగా అవతరించినవాడు. సాయంకాలమున స్వయముగ శాంతించువాడు, మంచును తొలగించువాడు.

# ఆదిత్య హృదయము

**వ్యోమనాథ స్తమోభేదీ ఋగ్యజుస్సామ పారగః**
**ఘనవృష్టి రపాం మిత్రో వింధ్యవీధీప్లవంగమః ||13||**

## భావం

ఆకాశమునకు అధిపతియైనవాడు రాహువును ఛే దించు లక్షణముగలవాడు, పూర్వాహ్ణమున ఋగ్వేదరూపము, మధ్యాహ్న సమయమున యజుర్వేదరూపమును, సాయంసమయమున సామవేదరూపమునను అలరారుచుండెడివాడు. ఘనముగా వర్షాలను కురిపించుచుండువాడు. అందువల్లనే జలములను వర్షింపజేయువాడు అని ఖ్యాతి వహించెను. వింధ్యగిరి మార్గమున అతివేగముగా సంచరించువాడు.

vishwakarmasammanyojana.com

# ఆదిత్య హృదయము

ఆతపీ మండలీ మృత్యుః పింగళ స్సర్వతాపనః
కవి ర్విశ్వో మహాతేజా రక్తః సర్వ భవోద్భవః ||14||

## భావం

వేడిని కలిగియుండువాడు, వృత్తాకారమైన బింబము గలవాడు, విరోధులను రూపుమాపుతాడు. ప్రభాతసమయమున పింగళవర్ణము కైగియుండువాడు, మధ్యాహ్న సమయమున సర్వప్రాణులను తపింపజేయుచుండువాడు. వ్యాకరణాది సమస్త శాస్త్రముల యందును పండితుడు. విశ్వమును నిర్వహించువాడు, గొప్ప తేజస్సు గలవాడు. సకల ప్రాణులయందును అనురక్తి గలిగియుండు వాడు, సమస్త ప్రాణుల ఉత్పత్తికి కారణమైనవాడు.

# ఆదిత్య హృదయము

నక్షత్ర గ్రహ తారాణా మధిపో విశ్వభావనః
తేజసామపి తేజస్వీ ద్వాదశాత్మ న్నమోస్తుతే ||15||

## భావం

నక్షత్రములకు, గ్రహములకు, తారలకును అధిపతియైనవాడు, విశ్వస్థితికి హేతువు. అగ్న్యాది తెజస్సులకు మించిన తేజస్సు గలవాడు, పన్నెండు రూపములతో విలసిల్లువాడు, ఈ నామములతో ప్రసిద్ధికెక్కిన సూర్యభగవానుడా నీకు నమస్కారం.

vishwakarmasammanyojana.com

# ఆదిత్య హృదయము

నమః పూర్వాయ గిరయే పశ్చిమే గిరయే నమః
జ్యోతిర్గణానాం పతయే దినాధిపతయే నమః ||16||

## భావం

స్వామీ! నీవు పూర్వగిరియందును,
పశ్చిమగిరియందును విలసిల్లుచుండువాడవు
గ్రహములకు, నక్షత్రములకు, దివారాత్రములకు
అధిపతివి. ఉపాసకులకు జయము అనుగ్రహించునట్టి
ఓ సూర్యభగవానుడా నీకు నమస్కారము.

vishwakarmasammanyojana.com

# ఆదిత్య హృదయము

జయాయ జయభద్రాయ హర్యశ్వాయ నమో నమః
నమో నమ స్సహస్రాంశో ఆదిత్యాయ నమో నమః ||17||

## భావం

జయములను, శుభములను చేకూర్చువాడవు, శ్యామవర్ణముగల రథాశ్వములుగలవాడవు, వేలాకొలది కిరణములు గలవాడవు, అదితి పుత్రుడవైన ఓ సూర్యభగవానుడా నీకు నమస్కారము.

vishwakarmasammanyojana.com

# ఆదిత్య హృదయము

**నమ ఉగ్రాయ వీరాయ సారంగాయ నమో నమః**
**నమః పద్మ ప్రబోధాయ మార్తాండాయ నమో నమః ||18||**

## భావం

నిన్ను ఉపాసించని వారికి నీవు భయంకరుడవు, ప్రాణులకు శక్తిని ప్రసాదించువాడవు. శీఘ్రముగ ప్రయాణించువాడవు. పద్మములను వికసింప చేయువాడవు, జగత్ప్రళయమునకు పిమ్మట మరల సృజించుటకై ఆవిర్భవించు నట్టి ఓ సూర్యభగవానుడా నీకు నమస్కారము.

vishwakarmasammanyojana.com

# ఆదిత్య హృదయము

బ్రహ్మేశానాచ్యుతేశాయ సూర్యాయాదిత్యవర్చసే
భాస్వతే సర్వభక్షాయ రౌద్రాయ వపుషే నమః ||19||

## భావం

బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులకు ప్రతీకవు. దివ్య తేజస్సంపన్నుడవు, కాంతికి నిధియైన వాడవు, ప్రళయకాలమున లయకారకుడవు. అందువలన రుద్రస్వరూపుడవైన ఓ సూర్యభగవానుడా నీకు నమస్కారము.

vishwakarmasammanyojana.com

# ఆదిత్య హృదయము

తమోఘ్నాయ హిమఘ్నాయ శత్రుఘ్నాయామితాత్మనే
కృతఘ్నఘ్నాయ దేవాయ జ్యోతిషాం పతయే నమః ||20||

## భావం

తమస్సును రూపుమాపువాడవు, జడత్వమును,
శీతలత్వమును నశింపజేయువాడవు, నిన్ను
ఆశ్రయించినవారి శత్రువులను సంహరించువాడవు.
పరమాత్మ స్వరూపుడవు, కృతఘ్నులను నశింపజేయుచు,
దివ్యతేజస్సు విరజిమ్ముచు, సమస్త జ్యోతులకు అధిపతివైన
నీకు నమస్కారము.

vishwakarmasammanyojana.com

# ఆదిత్య హృదయము

తప్తచామీకరాభాయ వహ్నయే విశ్వకర్మణే
నమస్తమోభినిఘ్నాయ రుచయే లోకసాక్షిణే ||21||

## భావం

బంగారమువంటి వన్నెగలవాడవు, ఆహుతులను గ్రహించువాడవు, సర్వజగత్కర్తవు, తమస్సులను పారద్రోలువాడవు, ప్రకాశస్వరూపుడవు, జగత్తున జరిగెడి సర్వజనుల కర్మలకు సాక్షియైన వాడవు. కనుక ఓ భాస్కరుడా నీకు నమస్కారము.

# ఆదిత్య హృదయము

నాశయత్యేషవై భూతం తమేవ సృజతి ప్రభుః
పాయత్యేష తప త్యేష వర్షత్యేష గభస్తిభిః ||22||

## భావం

రఘునందనా! ఈ ప్రభువే సమస్త ప్రాణులను లయమొనర్చును. పిదప సృష్టించి పాలించుచుండును. యితడు తన కిరణములచేత జగత్తు తపింపజేయును. వర్షములను ప్రసాదించుచుండును.

vishwakarmasammanyojana.com

# ఆదిత్య హృదయము

ఏష సుప్తేషు జాగర్తి భూతేషు పరినిష్ఠితః
ఏషచై వాగ్నిహోత్రం చ ఫలం చైవాగ్నిహోత్రిణామ్ ||23||

## భావం

యితడు సకల ప్రాణులలో అంతర్యామిగా నుండును. వారు నిద్రించుచున్నాను తాను మేల్కొనియేయుండును. హవిస్సు యొక్క స్వరూపమూ ఇతడే తత్ఫలస్వరూపమూ ఇతడే.

vishwakarmasammanyojana.com

# ఆదిత్య హృదయము

వేదాశ్చ క్రతవశ్చైవ క్రతూనాం ఫలమేవ చ
యాని కృత్యాని లోకేషు సర్వ ఏష రవిః ప్రభుః ||24||

## భావం

యితడు వేదవేద్యుడు,
యజ్ఞఫలస్వరూపుడు, లోకములో జరిగెడి
సమస్త కార్యములకు ఈ సూర్యభగవానుడే
ప్రభువు.

vishwakarmasammanyojana.com

# ఆదిత్య హృదయము

ఏనమాపత్సు కృచ్ఛేషు కాంతారేషు భయేషు చ
కీర్తయన్ పురుషః కశ్చిన్నావసీదతి రాఘవః ||25||

## భావం

రఘురామా! ఆపదలయందును,
కష్టములయందును, దుర్గమమార్గములయందును,
భయస్థితులయందును ఈ స్వామిని కీర్తించినవారికి
నాశనము ఉండదు.

vishwakarmasammanyojana.com

# ఆదిత్య హృదయము

పూజయస్వైన మేకాగ్రో దేవదేవం జగత్పతిమ్
ఏత త్త్రిగుణితం జప్త్వా యుద్ధేషు విజయిష్యసి ||26||

## భావం

దేవదేవుడు, జగత్పతియైన ఈ సూర్యభగవానుని ఏకాగ్రతతో పూజింపుము. ఈ ఆదిత్యహృదయమును ముమ్మారు జపించినచో నీవు ఈ మహా సంగ్రామమునందు విజయము పొందగలవు.

vishwakarmasammanyojana.com

# ఆదిత్య హృదయము

అస్మిన్ క్షణే మహాబాహో రావణం త్వం వధిష్యసి
ఏవముక్త్వా తదాగస్త్యో జగామ చ యథాగతమ్ ||27||

## భావం

మహాబాహో! రామా! ఈ క్షణముననే నీవు రావణుని వధింపగలవు అని పలికి అగస్త్య మహర్షి తన స్థానమునకు చేరెను.

vishwakarmasammanyojana.com

# ఆదిత్య హృదయము

ఏతచ్ఛ్రుత్వా మహాతేజా నష్టశోకో భవత్తదా,
ధారయామాస సుప్రీతో రాఘవః ప్రయతాత్మవాన్ ||28||

## భావం

మహాతేజస్వియైన శ్రీరాముడు అగస్త్యమహాముని ద్వారా ఈ ఆదిత్యహృదయ మహిమను గ్రహించి చింతా రహితుడయ్యెను. శ్రీరాముడు మిక్కిలి సంతృప్తి పొంది ఏకాగ్రతతో ఈ ఆదిత్యహృదయ మంత్రమును మనస్సునందు నిలుపుకొనెను.

vishwakarmasammanyojana.com

# ఆదిత్య హృదయము

ఆదిత్యం ప్రేక్ష్య జప్త్వాతు పరం హర్ష మవాప్తవాన్,
త్రిరాచమ్య శుచిర్భూత్వా ధనురాదాయ వీర్యవాన్ ||29||

## భావం

పిదప ముమ్మారు ఆచమించి శుచియై సూర్యభగవానుని చూచుచు ఈ మంత్రమును జపించి పరమ సంతుష్టుడాయెను. పిమ్మట అ రఘువీరుడు తన ధనువును చేబూనెను.

vishwakarmasammanyojana.com

# ఆదిత్య హృదయము

రావణం ప్రేక్ష్య హృష్టాత్మా యుద్ధాయ సముపాగమత్
సర్వయత్నేన మహతా వధే తస్య ధృతో భవత్ ||30||

## భావం

మిగుల సంతుష్టుడైయున్న ఆ రాముడు
రావణుని జూచి యుద్ధమునకై పురోగమించెను.
అన్ని విధములుగా గట్టి పూనికతో ఆ నిశాచరుని
వధించుటకు కృతనిశ్చయుడయ్యెను.

vishwakarmasammanyojana.com

# ఆదిత్య హృదయము

అథ రవి రవద న్నిరీక్ష్యరామం ముదితమనాః పరమం ప్రహృష్యమాణః
నిశిచరపతి సంక్షయం విదిత్వా సురగణమధ్యగతో వచస్త్వరేతి ||31||

## భావం

పిమ్మట దేవతలమధ్యనున్న సూర్యభగవానుడు రావణుడు
నశించుట తథ్యము అని ఎరింగి మానసోల్లాసము
పొందినవాడై, పరమ సంతోషముతో శ్రీరాముని జూచి
రామా! త్వరపడుము అని పలికెను.

vishwakarmasammanyojana.com